# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 6-06-2025 పేజీలు : 8


## మహిళ దారుణ హత్య

భీమదేవరపల్లి జూన్ 5 ప్రజా జ్యోతి





మహిళ దారుణ హత్య సంఘటన మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కోల సుమలత ను 35 గ్రామంలోని గూళ్ళ రాజు అనే వ్యక్తి కొట్టి చంపి పరారైనట్లు స్థానికులు తెలిపారు. మృతురాలికి భర్త పోచయ్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని కాజీపేట ఏసీపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐలు సాయి బాబు, ప్రవీణ్ కుమార్, చేరుకొని నిందితుని కోసం గాలిస్తున్నారు. మృతురాలి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

# 15 లోగా ఫిట్‌నెస్ పరీక్ష




- ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులపై ఆర్టీఏ దృష్టి - ఈ నెల 15వరకు అవకాశం

వరంగల్ జూన్ 6 : పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్‌నెసపై ఆర్టీఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల నుంచి ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సుల కళాశాలలున్నాయి. నిత్యం బస్సుల్లో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. కొద్దిపాటి నిర్లక్ష్యంతో అత్యంత విలువైన ప్రాణాలు గా ల్లో కలుస్తున్నాయి. ప్రమాదాల భారిన పడిన ఎన్నో కు టుంబాలు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులకు ఫిట్‌నెస్ లేకపోవడం, అనుభవంలేని డ్రైవర్లను నియమించడంతో జిల్లాలో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులపై ఆర్టీఏ దృష్టి సారించింది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల కు చెందిన బస్సులను ప్రతీ సంవత్సరం విధిగా ఫిట్‌నెస్ చేయించుకోవాలి. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు వరకు ఫిట్‌నెస్ చేసుకోవాలని ఉత్తర్వులు జారీచేసింది. ఈ నెల 15వ తేదీలోగా ఫిట్‌నెట్ చేసుకోవాలని గడువు విధించారు.

## సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య - రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి

జూన్ 05, ప్రజా జ్యోతి

ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.

మిగతా 8లో...

## వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

5 లో..



## మృతుని కుటుంబానికి ఎస్ఐ కొంక అశోక్ ఆర్థిక చేయూత



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 6:** మండల కేంద్రానికి చెందిన పిట్టల రాజేందర్ (41) ఇటీవలే గుండెపోటుతో మరణించాడు. కాగా కలసి చదువుకున్న పదవ తరగతి మిత్రుడు దామెర ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొంక అశోక్ మండలంలోని గుంటూరు పల్లివాసి గురువారం మృతిని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలు అందించారు. వారి వెంట తోటి మిత్రులు పోతుగంటి శ్రీధర్, జెట్టి కుమార్,ఉప్పుల కిరణ్, చిలుముల రాజేందర్‌లు వున్నారు.

# నేటి నుండి రైతు మహోత్సవ కార్యక్రమం

**-భీమదేవరపల్లి రైతులు భారీగా తరలి రావాలి-మండల వ్యవసాయ అధికారి**

**భీమదేవరపల్లి జూన్ 5 ప్రజా జ్యోతి:** నేటి నుండి రైతు మహోత్సవ కార్యక్రమం హుస్నాబాద్ నియోజకవర్గ హుస్నాబాద్ మండల కేంద్రంలో నిర్వహించబడుతుందని,రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్ద మొత్తంలో భాగస్వాములై వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు తెలుసుకొని అధిక దిగుబడులు, రాబడిని సాధించే మెలకువలను తెలుసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి పిలుపు ఇచ్చారు.ఈనెల 6, 7, 8 తేదీలలో రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించే హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీనిలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లానే కాకుండా కరీంనగర్, హనుమకొండ, జనగామ జిల్లాల నుండి రైతులను ఈ కార్యక్రమానికి తీసుకువచ్చి సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానం, సాంకేతికత కూడిన వ్యవసాయం ఏ విధంగా చేయాలి, వాణిజ్య పంటలు ఏ విధంగా ఉంటాయి. ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ఎలా అనేవి వర్క్ షాప్స్, డెమో ద్వారా రైతులకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఇలా రైతులే కాకుండా ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ కాలేజీల నుండి ప్రొఫెసర్స్, వివిధ వ్యవసాయ సంబంధిత కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖల అధికారులందరూ ఇందులో భాగస్వాములు అవుతున్నారన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదిక క్లస్టర్ల నుండి జిల్లాలోని అన్ని రైతు వేదికల ద్వారా రైతులను మొబలైజ్ చేసి 6,7,8 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బస్సుల ద్వారా రైతులను తీసుకురావడనికి ఏర్పాట్లు చేస్తున్నాము. అదేవిధంగా ఇక్కడ 134 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నాము. 6, 7, 8 తేదీలలో రైతులు రాగానే వాటిని సందర్శించి అవగాహన పెంచుకొని, ఫామ్ మెకానైజేషన్ కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. లేటెస్ట్ టెక్నాలజీ పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 1000 నుండి 1500 మంది రైతులు సౌకర్యం వంతంగా కూర్చునే సీటింగ్, ఎల్ఈడి స్క్రీన్స్, కూలర్లు, ఏసీ సౌకర్యంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన రైన్ ప్రూఫ్ జర్మన్ హాంగర్ టెంట్ లో ప్రతి అరగంటకు ఒక సెక్షన్ చొప్పున వర్క్ షాప్ నిర్వహించి వ్యవసాయ సంబంధిత వివిధ అంశాల పైన ఆయా నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు డెమో చూపించడం వారికి అర్థమయ్యే రీతిలో చెప్పడం జరుగుతుందని, రైతులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, వేల మంది రైతులు, ఇతరులు ఈ కార్యక్రమానికి వస్తున్నందున ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖకు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యుత్ సరఫరా లో సమస్య రాకుండా విద్యుత్ శాఖ వారికి, ముందస్తు జాగ్రత్తల కోసం ఫైర్ సర్వీస్ వారికి, త్రాగునీరు కోసం ఆర్డబ్ల్యూఎస్ వారికి, శానిటేషన్ పనుల కోసం మున్సిపాలిటీ, ప్లాస్టిక్ నియంత్రణ కొరకు స్టీల్ ప్లేట్లను ఏర్పాటుకు పంచాయతీ సిబ్బందికి, భోజనాల కోసం డిఆర్డిఏ ను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం అందరూ ఈ కార్యక్రమానికి సహకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.

మొదటిరోజు 6 ఆరవ తేదీ నాడు 4500 మంది రైతులతో పాటుగా శాస్త్రవేత్తలు, తదితరులు మొత్తం 6500 మంది పాల్గొంటారని, ఏడవ తేదీ నాడు 4,000 మంది, 8 తేదీ నాడు 4000 మందిని అంచనా వేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఇప్పటికే రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారితోపాటు ఇతర ప్రజా ప్రతినిధులను కూడా వ్యక్తిగతంగా ఆహ్వానం పలికామని వారి వీలును బట్టి వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, హుస్నాబాద్ ఏసీపి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ శాఖ జయింట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు సంబంధిత శాఖల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ సిద్ధమైన మల్బరీ మొక్కలు ప్రకృతిని కాపాడుతాయి

**జాయింట్ డైరెక్టర్ పట్టు పరిశ్రమ అధికారి డి. అనసూయ**

**ఎల్కతుర్తి జూన్ 5 ( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పట్టు పరిశ్రమ శాఖ సి. ఆర్. సి. ఫారం లో జాయింట్ డైరెక్టర్ పట్టు పరిశ్రమ అధికారిని శ్రీమతి డి. అనసూయ పర్యావరణ పరిరక్షణ క్రింద సహజ సిద్ధమైన మల్బరీ మొక్కలు ప్రకృతిని కాపాడుచు సహజ సిద్ధమైన మల్బరీ మొక్కల ఆకులు పట్టు పురుగులకు ఆహారముగా తీసుకుని పట్టు రైతులకు నెల నెల ఆదాయం పొందవచ్చును మల్బరీ మొక్కలు నాటుట వలన చుట్టు పక్కల వాతావరణం కలిగి ఉండును. దీని వలన భూమి లోనీ సారాంశం కాపాడుతూ రాబోయే తరానికి నాణ్యమైన భూమిని ఇవ్వగలం సెంటర్ సిల్క్ బోర్డు చైర్మెన్ ఆదేశాల ప్రకారం మల్బరీ మొక్కలు నాటడం జరిగినది.ఈ సందర్భంగా పట్టు రైతులకు సెంటర్ సిల్క్ బోర్డు సమగ్ర సిల్క్ -2 క్రింద ఎస్సీ /ఎస్టిరైతులకు రేరింగ్ గది నిర్మాణం కోసం ? 2,93,500/- మల్బరీ తోట 2-00 ఎకరాల తోట నాటుకోవాలి ఇందుకు ప్లాంటేషన్ కు 78,000/300, నేత్రకలు,10 ట్రేస్ ఇరిగేషన్ కొరకు 60,000/- ఇవ్వడం జరుగును.అలాగే బీసీ/ఓసి రైతులకు రేరింగ్ గది నిర్మాణం



కోసం 2,25,000/ ప్లాంటేషన్ కు 60,000/ 300 నేత్రికలు,10 ట్రేస్ ఇరిగేషన్ కొరకు 50,000/ ఇవ్వబడునుఅలాగే ఉపాధి హామీ పథకం కింద రైతులకు మెంటనేషన్ ఇవ్వబడును. పట్టు గుళ్ళ కు కిల్లో కు బోనస్ 75/- ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో ఎం. సారంగపాణి, పట్టు పరిశ్రమ అధికారి,కె.సంజీవ్ రెడ్డీ, పట్టు పరిశ్రమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బాటిల్స్ తో తయారు చేసిన పులా కుండీలు, చెత్త బుట్టలు

**పర్వతగిరి, జూన్ 05 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్నారం షరీఫ్ గ్రామంలో మండల ఎంపీఓ, అన్నారం గ్రామ ప్రత్యేక అధికారి శేషంజన్ స్వామి గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని,అనతరం ప్లాస్టిక్ బాటెల్స్ తో ఏర్పాటు చేసిన పులకుండి లో మొక్కను నాటరు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సిబ్బంది ప్లాస్టిక్ బాటిల్స్ తో తయారు చేసిన చెత్త బుట్టను చూసి ప్రత్యేక అధికారి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వృక్షో రక్షిత రక్షితః పర్యావరణ దినోత్సవం

**సైకిల్ యాత్ర చిన్నూరు మల్లేశం**

**లింగాల గణపురం,జూన్, 5 (ప్రజాజ్యోతి):** పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా చెన్నూరు మల్లేశం మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా గల మహా వృక్షాలను కాపాడుకోవాలని రోడ్డు మార్గములకు ఇరువైపుల గల వృక్షాలకు వివిధ సంస్థలు, కంపెనీలకు సంబంధించిన ప్లాస్టిక్ ప్రచార బోర్డులు, బ్యానర్లను ఇనుప చువ్వలతో,మొలలతో దిగ్గొడుతూనారు మరియు ఇనుపవైర్ తో చెట్టుకు ఉరి వేసినట్టుగా వృక్షం చుట్టూ గట్టిగా బిగిస్తున్నారు. కాండం మధ్యలో విచ్చలవిడిగా మొలలు కొట్టడం వల్ల వృక్షాల బెరడు దెబ్బతిని జీవితకాలం తగ్గుతోంది. మొలలు కొట్టిన చోట బొడుసుగా ఏర్పడి కాండం బొరియగా మారి గాలి దుమారాలకు కూలిపోతున్నాయి. జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా పై అమానవీయ చర్యలను మన జిల్లాలో నివారించి వృక్ష జాతి పరిరక్షణకు, పర్యావరణ సమతుల్యతకు కాపాడుకోవాలని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సైకిల్ యాత్ర చీటూరు, కిష్టగూడెం, కుందారం, నెల్లుట్ల గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయ సూపర్డెంట్ శ్రీకాంత్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రవి, కామెడీ సురేందర్ రెడ్డి, బర్ల గిరిబాబు, లోకుంట్ల ఆగరాజు, రాగల్ల ఉపేందర్, బర్రె మల్లేశం కొత్తపెల్లి అశోక్, నరసింహ , తిరుమల్ రెడ్డి, అశోక్ రెడ్డి గుగ్గిళ్ళ నరసయ్య, చిర్ర వీరస్వామి, నరసింహులు, బోయిని ప్రశాంత్,ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**- పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం పై ఎస్ హెచ్ జీ లకు శిక్షణ**




**వరంగల్ సిటీ, జూన్5 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా బృందాలకు (ఎస్ హెచ్ జీ) మొక్కలు నాటడంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ఎస్ హెచ్ జీ బృందాలు ఇట్టి శిక్షణను సమర్థవంతం గా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ వో లు రమేష్, లక్ష్మారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ అనూహ, సి ఓ లు శ్రీలత, సుజాత, మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కళ నెరవేరుస్తుంది

**ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

**దామెర, జూన్ 05 (ప్రజాజ్యోతి)::** కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కళ నెరవేరుస్తుందని, ఇందిరమ్మ ఇండ్లతో పేదవాడి సొంతఇంటి కళ నెరవేరుతుందని ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు, దామెర మండలాల్లోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. దామెర మండలం దుర్గంపేట గ్రామంలో, ఆత్మకూరు మండలంలోని అక్కంపేట, పెద్దాపూర్, నీరుకుళ్ల గ్రామాల్లో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకల నెరవేరుతుందని, లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూసుకోవాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని, ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత



క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ లోనే అతిపెద్ద శివాజీ విగ్రహం ఆవిష్కరణ

**దాతలను అభినందించిన ఎమ్మెల్యే**





**ఆత్మకూరు, జూన్ 05 (ప్రజాజ్యోతి)::** తెలంగాణ లోనే అతిపెద్ద శివాజీ విగ్రహాన్ని ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దుకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు. శివాజీ మహారాజ్ తన పాలనలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించి, మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా, అసమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని, ఆయన కేవలం యుద్ధ తంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు. శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించాడు. పరకాల నియోజకవర్గం లో ఆరే సంక్షేమ భవనానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని, సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించాడని అన్నారు. శివాజీ గొప్ప తనాన్ని భావి తరాలకు తెలిపేందుకు ఇలాంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి శివాజీ, నాగుర్ల వెంకన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరె కుల సంఘం నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా జేఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ

**-యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు.-విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దు.**

**-ప్రజలకు అవగాహన కల్పించిన కవ్వ లక్ష్మారెడ్డి**

**ఎల్కతుర్తి జూన్ 5 ( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కేశవాపూర్ గ్రామంలో గురువారం రోజున జేఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ నిర్వహించడం జరిగింది. మహిళ సంఘాల సహకారంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ మత్తు పదార్థాలను వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ లో బెట్టింగ్ ఆఫ్ ద్వారా డబ్బులు వృధా చేసుకుంటున్నారని అన్నారు. ఫోన్ లో లోన్ తీసుకొని తిరిగి తీర్చలేక పణాలు తీసుకుంటున్నారని అన్నారు. యువత పూలే చూపిన మార్గంలో నడవాలని జ్ఞానం వైపు అడుగులు వేసి మార్గదర్శులుగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దేగల సారయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి



చెప్యాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, తాళ్లపల్లి ప్రభాకర్, జగదీష్, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ఈరా రమేష్, భీమ్ రాజ్, మేకల శంకర్, ఇనుగల సుధాకర్, సొల్లేటి మంజుల, పోలు హైమ, ఆరేపల్లి దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# జోసా కౌన్సెలింగ్ పై వరంగల్ నిట్ లో అవగాహన సదస్సు





**వరంగల్ బ్యూరో, జూన్ 05 (ప్రజాజ్యోతి)::** జోసా కౌన్సెలింగ్ కు హాజరయ్యే విద్యార్థులకు, తల్లిదండ్రులకు వరంగల్ నిట్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జూన్ 9 న జోసా అభ్యర్థుల కోసం ఓపెన్ హౌస్‌ను నిర్వహించనున్నట్లు నిట్ అధికారులు తెలిపారు. జాయింట్ సీట్ అలోకేషన్ అథారిటీ (జోసా) ద్వారా ప్రవేశాన్ని కోరుతున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ వారు జూన్ 9, 2025 (ఆదివారం) న అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ లో ఓపెన్ హౌస్‌ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యావేత్తలు మరియు ప్రస్తుత విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సంభాషణ, శాఖల ఎంపిక, సీటు కేటాయింపు, క్యాంపస్ సౌకర్యాలపై సందేహాను నివృత్తి చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని నిట్ వరంగల్ అధికారిక యూట్యూబ్ ఛానల్ లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. హాజరు కావలేని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆన్లైన్‌లో వీక్షించవచ్చు. నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డీన్లు, విభాగాధిపతులు మరియు విద్యార్థుల ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రసంగించి, జోసా కౌన్సిలింగ్ ప్రక్రియలో అభ్యర్థులకు మార్గనిర్దేశనం చేయనున్నారు.

# గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**- 2025 -26 విద్యా సంవత్సరానికై అడ్మిషన్లు ప్రారంభం**

**- కళాశాల ప్రిన్సిపాల్ డా. వి రాధిక**



**వరంగల్ సిటీ, జూన్ 5 (ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్ వద్ద గల వరంగల్ తూర్పుతెలంగాణ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.వి రాధిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌ఎడ్యుకేషనల్‌ఇన్స్టిట్యూషన్స్‌సొసైటీ (టీ.జీ.ఎస్.డబ్ల్యు.ఆర్.డి.సి.డబ్ల్యు) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 28 మహిళ డిగ్రీ కళాశాలల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను బిఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. డిగ్రీలో అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్ష 2025లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక ఆదాయం లక్షన్నర, పట్టణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం రెండు లక్షలకు మించరాదని పేర్కొన్నారు.

**వరంగల్ తూర్పు డిగ్రీ కళాశాలలోని గ్రూపుల వివరాలు:**

బీఎస్సీ (ఎంపీసీ, ఎం ఎస్ టి సి ఎస్, బి జెడ్ సి, ఎం బి జెడ్ సి), బి ఏ (హెచ్ ఈ పి), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ అనాలటిక్స్) గ్రూపులలో అడ్మిషన్ పొందుటకు దరఖాస్తు పత్రాలను సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో నేరుగా సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించేందుకు జూన్ 23 చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తు తో పాటు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కుల మెమో, జనవరి 1, 1/2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసి ఇవ్వాలని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇట్టి ఫోన్ నంబర్ 7995010683, 7702676584 లలో సంప్రదించి రావాలని ప్రిన్సిపల్ డా. వి రాధిక తెలిపారు.

# వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 5 (ప్రజాజ్యోతి) :** వనమహోత్సవాన్ని విస్తృతంగా చేపట్టి నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్దేశించిన 30 లక్షలు 50 వేల మొక్కలు నాటేందుకు వనమహోత్సవం లక్ష్యాలను, జల శక్తి అభియాన్, సీజనల్ వ్యాధులు వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆయా శాఖల వారీగా లక్ష్యాలు రూపొందించుకొని రోజువారి నివేదిక అందించాలన్నారు. ముందుగా వనమహోత్సవం పై మాట్లాడుతూ అటవీ శాఖలోను, మున్సిపాలిటీలో కూడా మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, హాస్టల్స్, స్కూల్స్ , గ్రంథాలయాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు పశు వైద్య కేంద్రాలు ప్రభుత్వ భవనాలు, రైతు వేదికలు, అంగన్వాడి కేంద్రాలలో తప్పనిసరిగా మొక్కలను నాటింపచేయాలన్నారు. పంచాయతీ రాజ్ రహదారులు రోడ్లు భవనాల శాఖ రహదారులు వెంట అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ చేపట్టాలని, ప్రతి మొక్క వివరాలు రిజిస్టర్లో నమోదయి ఉండాలన్నారు. బడిబాట నిర్వహించే గ్రామ సభలలో వనమహోత్సవం ఆవశ్యకత గురించి తెలియ చెప్పాలన్నారు. జాతీయ కుటుంబ లబ్ది పథకం పై గ్రామ సభలలో తెలియచెప్పాలని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరంలలోపు చనిపోయిన వారి వివరాలు సేకరించాలన్నారు. సంపాదించే కుటుంబం పెద్దను కోల్పోతే ఆ కుటుంబం కష్టాల పాలు కాకూడదన్నది జాతీయ కుటుంబ లబ్ది పథకం యొక్క లక్ష్యం అన్నారు. నిధులు సమృద్ధిగా ఉన్నందున అర్హులైన పేదలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జల శక్తి అభియాన్ లక్ష్యాలను సాధించాలన్నారు ప్రతి ప్రభుత్వ సంస్థకు తప్పనిసరిగా వర్షపు నీరు ఇంకింపజేసేందుకు సోక్ పిట్ నిర్మించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం కొరకు కలెక్టర్ కార్యాలయంలో నమూనా ఇంకుడు గుంతలు నిర్మించి అవగాహన కలగజేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పై మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి రాకూడదన్నారు. వర్షం కురిసిన మరుసటి రోజు నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. త్రాగునీటిని క్లోరినేషన్ చేయిస్తూ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. దోమలు ఎక్కువగా ఉన్న మురికివాడలలో ఫాగింగ్ చేయించాలని కలెక్టర్ సూచించారు. జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రులకు వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించాలని అత్యధికంగా రక్త నమూనాలు సేకరించి ఎటువంటి మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మాధురి షా, డిఆర్డిఏ పిడి వసంత, డిపిఓ స్వరూప, డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జున రావు, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, పశు సంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్ ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన వాతావరణ మార్పులు, కరెంటు కోతలు: రైతుకు గుండెకోత, 300 కోళ్లు మృతి



**నెక్కొండ జూన్ 5 (ప్రజాజ్యోతి):** వాతావరణ మార్పుల తీవ్రత, అనిశ్చిత కరెంటు కోతలు నెక్కొండ మండలం అలంకాని పేట లోని పౌల్ట్రీ రైతు కు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల సంభవించిన తీవ్రమైన ఉష్ణోగ్రతలు, ఆపై తలెత్తిన విద్యుత్ సరఫరా అంతరాయాల కారణంగా రాంపల్లి రాజగోపాల్ అనే రైతుకు చెందిన సుమారు 300 కోళ్లు మృతిచెందాయి. ఈ ఘటన రైతును తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడిలోకి నెట్టింది.వివరాల్లోకి వెళ్తే, గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అసాధారణ స్థాయిలో పెరిగిపోయాయి. సాధారణంగా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లకు సరైన ఉష్ణోగ్రతను నియంత్రించడానికి వెంటిలేషన్ ఫ్యాన్లు, కూలింగ్ సిస్టమ్స్ వంటివి అవసరం. వీటికి నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత కీలకం. అయితే, వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడిన అధిక విద్యుత్ డిమాండ్, తగినంత సరఫరా లేకపోవడం వల్ల తరచుగా కరెంటు కోతలు ఏర్పడుతున్నాయి.రాంపల్లి రాజగోపాల్ తన ఆవేదనను వెలిబుచ్చుతూ, "మధ్యాహ్న సమయంలో ఉన్నట్టుండి కరెంటు పోయింది. వేడికి కోళ్లు ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. ఫ్యాన్లు, కూలర్లు పని చేయకపోవడంతో సుమారు 300 కోళ్లు చనిపోయి ఉన్నాయి. లక్షల్లో నష్టం వాటిల్లింది. ఈ కోళ్ల పెంపకంతోనే నా జీవనం ఆధారపడి ఉంది. అప్పులు చేసి మరీ ఫారం నడుపుతున్నాను. ఇప్పుడు ఎలాగని దిక్కుతోచడం లేదు," అని కన్నీటిపర్యంత మయ్యారు.ఈ ఘటన కేవలం రాంపల్లి రాజగోపాల్ ఒక్కరి సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా అనేక మంది పౌల్ట్రీ రైతులు ఇలాంటి సవాళ్లనే ఎదుర్కొంటున్నారు. వాతావరణ మార్పులు, కరెంటు కోతలు నేరుగా వారి ఉపాధిని దెబ్బతీస్తున్నాయి. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు, అనూహ్య వాతావరణ మార్పులు కోళ్లపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే, వెంటిలేషన్ లేక, తగినంత చల్లదనం లేక పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు పెట్టుబడి ఖర్చులు పెరుగుతుండగా, మరోవైపు ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు, మౌలిక సదుపాయాల కొరత వారిని కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించి, పౌల్ట్రీ రైతులకు నష్టపరిహారం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, లేదా ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వాడకాన్ని ప్రోత్సహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే, పౌల్ట్రీ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మెడికవర్ హాస్పిటల్ లో పర్యావరణ దినోత్సవ వేడుకలు

**- పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి**

**- హాస్పిటల్ సెంటర్ హెడ్ నమ్రత**



**వరంగల్ సిటీ, జూన్ 05(ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో వైద్యులు, మరియు ఉద్యోగులు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ "పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజానికి పచ్చదనం ఎంతో అవసరం అని అన్నారు. ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్క నాటి దానిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించవచ్చు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్, డాక్టర్ షఫీ, డాక్టర్ కార్తిక్ రెడ్డి, డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ దీపక్, డాక్టర్ గిరిష్, డాక్టర్ అముతుల్ హఫ్సా, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రదీప్ విట్టా, డాక్టర్ శ్రీజన్, డాక్టర్ ప్రసన్న మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా నేరెళ్ల రామకృష్ణగౌడ్ కు జన్మదిన వేడుకలు

**టేకుమట్ల బిఆర్ఎస్ నాయకులు**

**టేకుమట్ల జూన్ 05 ప్రజాజ్యోతి న్యూడిల్స్:**టేకుమట్ల మండల కేంద్రంలో



బిఆర్ఎస్ పార్టీమండల కార్మిక శాఖ అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్ జన్మదినం సందర్భంగా మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసిఘనంగా సన్మానించారు.ప్రజా సంఘ నాయకులకు యువతి యువకులకు విద్యార్థులకు ప్రజలకు ప్రభుత్వ అధికారులకు వారిదిగా ప్రజాసేవకు అంకితమైన నాయకుడు వారు నిండు నూరేళ్ళ ప్రజా సేవాలో కొనసాగాలని ఎవ్వరికి ఎలాంటి కష్టాలు వచ్చినా నేనున్నానని ఆపదలో ఆదుకున్న మంచి మనసు ఉన్న వారని రామకృష్ణ గౌడ్ నిండు నూరేళ్ళ చల్లంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల ప్రజలుదీవించినారు.

# 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం : జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్

**డోర్నకల్ జూన్ 5 (ప్రజాజ్యోతి):**



డోర్నకల్ మండలంలోని సంకీస గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల కింద రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుల పనులను జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండు బాబు మాట్లాడుతూ.. డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. కాలనీలో రోడ్లు, మురికినీటి కాలువలు, విద్యుత్ సరఫరా లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసంశేఖర్, సీనియర్ నాయకులు తాళ్లూరి హనుమ, అంగోత్ వెంకన్న,శెట్టి కరుణాకర్, మైనార్టీ అధ్యక్షుడు పటాన్ అఫ్జల్, ముల్కలపల్లి నగేష్, దోమల కిరణ్, ఎడ్ల నాగరాజు, ముల్కలపల్లి వెంకటేష్, రాజా, గురునాథం, వరయ్య దేవయ్య, బుచ్చాలు తిరపయ్య నాగయ్య, కిట్టమ్మ, రమ పులి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవుడు పుట్టినవర్కర్స గిట్టే వరకు తోడు ఉండేది కర్ర మాత్రమే

**- ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన తహసిల్దార్**



**పర్వతగిరి,జూన్05(ఆదాబ్ హైదరాబాద్):** పర్వతగిరి మండలం రోల్లకల్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక తహసిల్దార్ టి వెంకటస్వామి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ ప్లాస్టిక్ ను నిషేధించడానికి కృషి చేయాలని సూచించారు. మానవ జాతి పుట్టినప్పటి నుండి మరణించేంతవరకు మానవ మనుగడకు ఉపయోగపడేది కేవలం కర్ర మాత్రమేనని తెలిపారు. పుట్టినప్పుడు తొట్టితో మొదలుకొని నడక నేర్పడానికి మూడు చక్రాల బండి, పడుకోవడానికి మంచంగా కూర్చోవడానికి కుర్చీ గా ముసలి తనములో చేతి కర్రతో పాటు దాన సంస్కారాలకు వరకు చివరి తోడుగా కేవలము కర్ర మాత్రమే ఉంటుందని వివరించారు. కావున ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి వర్కర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను అంతం చేద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- డా. రతన్ సింగ్ ఠాకూర్**




**వరంగల్ సిటీ, జూన్ 5 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని ప్లాస్టిక్ వాడకము తగ్గించడం, పునర్ వినియోగము, ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం మరియు ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణంపై దాని ప్రభావం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ విచ్చేసి మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారి నియంత్రించుకోలేకపోతే భూ,జల, వాయు అన్ని రకాల కాలుష్యాలు ఏర్పడి మానవ మనుగడకే పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్, 80 మైక్రాల కన్నా తక్కువ మందంగల బ్యాగులను( కవర్స్ ను) వాడొద్దని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచి పర్యావరణను పరిరక్షించి భావితరాలకు ఒక మంచి వాతావరణాన్ని అందించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని కోరారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ఇది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించి ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ అంశంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో కన్జ్యూమర్ ఉద్యమకారిణి డాక్టర్ గిరిజారాణి, ఘనపూర్ మాజీ మార్కెటింగ్ చైర్మన్ భిక్షపతి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, జి శ్రీనివాస్, ఎస్ సంజీవ ,అశోక్ వాలంటీర్లు నికిత ,శ్రావ్య, రాజశ్రీ, రాజేశ్వరి, దేవి శ్రీ ప్రసాద్, సాకేత్, సాయి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో యాక్టింగ్ ట్రైనింగ్ కోర్స్ ప్రవేశ పెట్టాలి

**- సకల కళా సాంస్కృతిక మండలి అధ్యక్షుడు గడ్డం సుధాకర్**




**వరంగల్ సిటీ, జూన్ 5 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో యాక్టింగ్, స్క్రిప్ట్ రైటింగ్, దర్శకత్వం కోర్సులను ప్రవేశ పెట్టాలని సకల కళా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ కు కళాకారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ లో ఔత్సాహిక కళాకారులకు కొదువ లేదని, వారిలో వున్నా టాలెంట్ ని నిరూపించుకోవడానికి అనేక రకాల వేదికలను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా యాక్టింగ్, స్క్రిప్ట్ రైటింగ్, డైరెక్షన్ లో ఈ నడుమ వరంగల్ నుండి అనేక మంది రానిస్తున్నారు. ఐతే వరంగల్ లో మాత్రం వీటిని నేర్పించడానికి ఏ కాలేజీ లోనూ కోర్సులు లేకపోవడం వల్ల ఈ రంగంలో ఆసక్తి వున్నా యువత హైదరాబాద్ కి వెళ్తున్నారని అన్నారు. ఈ సమయంలో అనేక ప్రయివేట్ వ్యక్తులు సంస్థలు ఆయా రంగాల్లో శిక్షణ పేరుతో వీరి దగ్గర వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అదేవిదంగా యువత తమ టాలెంట్ ని చాటుకోవడానికి యూట్యూబ్, రీల్స్, షార్ట్స్, షార్ట్ ఫిల్మ్స్ చేస్తున్నారని ఐతే ఇలాంటి వారికి ఆయా రంగాల్లో సమగ్ర శిక్షణ గనుక ఇచ్చినట్టయితే ఆ రంగంలో వారు ఇంకా రాణించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయాని పేర్కొన్నారు. కనుక ప్రతిష్టత్మకమైన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నటన, స్క్రిప్ట్ రైటింగ్, దర్శకత్వం విభాగాలలో సర్టిఫికెట్ కోర్సులను అందించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నటులు గడ్డం సుధాకర్, రచయిత దర్శకుడు రాజేష్ ఖన్నా, పాటల రచయిత పలాటి రాజు, గాయకులు వెనమళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ లక్ష్యాలను సాధించాలి



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 5 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం అందించాలని సంకల్పాన్ని నెరవేర్చేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆదేశించారు. గురువారం సన్న బియ్యం పంపిణీ పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ జనగామ పట్టణంలోని 2 నిత్యవసర దుకాణాలను సందర్శించి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయాలన్నారు. మండల స్టాక్ పాయింట్లను కూడా సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ లో జాప్యం తగదని వేగవంతంగా చేపట్టాలన్నారు.

# రైతులకు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

**రైతు సంఘం ఆధ్వర్యంలో బ్యాంకుల ముందు ధర్నా**




**పాలకుర్తి జూన్ 05/ ప్రజా జ్యోతి /** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ రైతులకు రెండు లక్షల పైబడిన రుణమాఫీ చేసి, క్రొత్త రుణాలు ఇవ్వాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ల ముందు గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టి జి బి ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, పిఎన్ బి బ్రాంచ్ మేనేజర్ రమేష్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాలేదని, వెంటనే రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని తొర్రూరు, పాలకుర్తి సహకార సంఘాలు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ,తెలంగాణ గ్రామీణ బ్యాంకుల ద్వారా మొత్తం మాఫీ అయిన రుణం 47 కోట్ల 60 లక్షల రూపాయలు కాగా ఇంకా 69 కోట్ల 23 లక్షల రూపాయలు రుణమాఫీ కావలసి ఉందని అన్నారు. మూడు నెలల్లో రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పూర్తి రుణమాఫీ చేయలేదని,రైతు భరోసా ఎన్ని ఎకరాలకు ఇస్తారన్న విషయం పూర్తిగా చెప్పకపోగా, ప్రభుత్వం ఏర్పడి మూడు పంట సీజన్ల అవుతున్నప్పటికీ జనవరి కి ముందు ఒకే విడతా గా అరకొరగా మంజూరీ చేసి చేయి దులుపుకుందని తెలిపారు. వానకాలం సీజన్ ప్రారంభం అయినందున రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేసి , రుణమాఫీ కాని వారికి రుణమాఫీ పూర్తి చేసి రైతులందరికీ తిరిగి రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులందరినీ సమీకరించి బ్యాంకుల ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమసత్యం, ముసుకు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, మదార్ , సిహెచ్ . కొమురయ్య ఒగ్గుల కొమురయ్య, బెల్లంకొండ రామ్, గడ్డి సమ్మయ్య, పనికిరా భాస్కర్, బానోతు నరసింహా, నక్క రమేష్, రాపోలు సత్యం, మానుపాటి జంపయ్య, బచ్చు శ్రీలత , తోటకూరి నరసయ్య, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావును సత్కరించిన సుభాష్ రావు

**- వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం**



**వరంగల్ సిటీ, జూన్ 5 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన నడిపెల్లి వెంకటేశ్వరరావు ను వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుభాష్ రావు మాట్లాడుతూ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వరరావుకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో వెలమ కులస్తులందరినీ ఏకతాటి మీదికి తీసుకురావాలన్నారు. అధిక సంఖ్యలో సంఘంలో సభ్యత్వాలను పెంచాలని కోరారు. విలువ సంక్షేమ సంఘానికి ఫంక్షన్ హాల్ మరియు లైబ్రరీని ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీనికి నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సుభాష్ రావు వెంట ప్రహ్లాద రావు, వినాయక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్ష్యం చెప్పిన వ్యక్తిపై దాడి



**శాయంపేట జూన్ 5 ప్రజా జ్యోతి :** ఒక పంచాయతీ విషయంలో ఇరువురి మధ్య సాక్ష్యం చెప్పినందుకే ఓ వ్యక్తిని విచక్షణ రహితంగా చితకబాదిన సంఘటన మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుపల్లి గ్రామానికి చెందిన రేగూరి వెంకటరామిరెడ్డి భూమిని గజ్జెల లింగమూర్తి అనే రైతు నాలుగు సంవత్సరాలుగా కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో పల్లె బుచ్చి మల్లయ్య, రేగూరి వెంకటరామిరెడ్డి భూమి గట్టుల మధ్య గొడవ జరగడంతో వారు ఇరువురు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పంచాయతీ విషయంలో సాక్ష్యం చెప్తావా అంటూ పల్లె కోటి అనే వ్యక్తి గజ్జల లింగమూర్తిని దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా చేతికి అందిన దానితో కొట్టడంతో బాధితుడుకి గాయాలు అయ్యాయాన్ని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## జీవితం మీద విరక్తి చెంది మహిళ మృతి



**ఎల్కతుర్తి జూన్ 5 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన బచ్చు లక్ష్మి (48) అనే మహిళ అప్పులు ఎక్కువ అయి జీవితం మీద విరక్తి చెంది డీజిల్ మీద పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎల్కతుర్తి ఎస్ఐ అక్కెనపల్లి ప్రవీణ్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం బచ్చు రామారావు - లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. రామారావు 5 ఏండ్ల క్రితం అప్పులు చేసి ఇల్లు కట్టాడు. ఈ అప్పులు రోజు రోజుకు ఎక్కువ అయ్యాయి. దీనితో తనకున్న 4 ఎకరాలు అమ్మి అప్పులు తీర్చాడు. అయితే ఈ క్రమంలోనే రామారావు మద్యానికి బానిస అయ్యాడు. తాగుడు బంద్ చేయాలని భార్య లక్ష్మి ఎంత చెప్పిన రామారావు వినలేదు. దీనితో పిల్లలకు ఆస్తులు ఎం లేకుండా చేసాడని, తాగుడు బంద్ చేయలేదు అని జీవితం మీద విరక్తి చెంది ఈ నెల 4న లక్ష్మి ఇంట్లో ఉన్న డీజిల్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఏంజిఏంకు తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. పెద్ద కుమారుడు రోహిత్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మామునూరు ఎయిర్పోర్ట్ పై ల్యాండ్ నెగోషియేషన్ కమిటీ సమావేశం

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ జూన్ 05 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారంమామునూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు భూసేకరణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన డిస్టిక్ లెవెల్ ల్యాండ్ నెగోషియేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెగోషియేషన్ కమిటీ సమావేశంలో ఎయిర్పోర్ట్ నిర్మాణంలో గాడిపల్లి ప్రాంతంలో వ్యవసాయేతర భూమి కోల్పోయిన భూముల పరిహారం చెల్లింపు పై భూ యజమానులతో చర్చించడం జరిగింది.గురువారం వ్యవసాయేతర భూములు కోల్పోయిన భూ యజమానులకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, 61134.5 చదరపు గజాల మేర భూములు, ప్లాట్లు కోల్పోతున్న 50 మంది యజమానులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర చదరపు గజానికి రూ.4887 గా కలెక్టర్ అధ్యక్షతన డిస్టిక్ లెవెల్ ల్యాండ్ నెగోషియేషన్ కమిటీ నిర్ణయించింది. కాగా, మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటులో 220 ఎకరాల వ్యవసాయ భూ సేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 309 మంది రైతులతోనేగోసియేషన్ కమిటీ కాన్సెంట్ అవార్డుగా ఎకరానికి కోటి 20 లక్షల రూపాయలు బుధవారం నిర్ణయించిన విషయం విదితమే. తెలంగాణ రాష్ట్రంలో



హైదరాబాదు తర్వాత రెండో రాజధానిగా వరంగల్ ను అభివృద్ధి చేయుటలో భాగంగా ప్రభుత్వ%శీ% అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విమానాశ్రయ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భూ యజమానులు అంగీకరించి సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్, సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాహసిల్దార్ నాగేశ్వర్, ల్యాండ్ ఏక్వేజెషన్స్ సూపర్డెంట్ శ్రీకాంత్, ఈఈ ఇరిగేషన్ శంకర్, ఆర్ అండ్ బి డిఇ దేవిక చౌహన్ ల్యాండ్ ఎక్విజేషన్ డిటి త్రినాద్ రెడ్డి, గాడిపెల్లి భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు పొన్నం అనూప్ ఎవరు

**అధికారులను పక్కకు నెట్టి నాయకులే ఇందిరమ్మ పట్టాలు పంపిణీ చేస్తున్నారు.**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్**



**ఎల్కతుర్తి జూన్ 5 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎవరైనా పంపిణీ చేయొచ్చా మరి మంత్రి ఎందుకు ఉన్నట్టు ప్రజా సేవ చేసేందుకు టైం దొరకడం లేదా ప్రజా పాలన అంటే ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవ చేయడమా లేదా కుటుంబ సభ్యులకు అధికారం కట్టబెట్టుకోవడమా మరి అధికారులకు మీరిచ్చే విలువ ఏముంది అధికారులను పక్కనపెట్టి ఎవరైనా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయొచ్చా అని. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ప్రభుత్వాన్ని ప్రశించారు ఇకముందు ఇలాంటివి జరగకుండా ప్రోటోకాల్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి,మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు,మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్, మండల కార్యదర్శి జూపాక జడ్సన్, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదాస్తులను సద్వినియోగం చేసుకోండి

**భూ సంబంధ అన్ని సమస్యలకు భూభారతిలో పరిష్కారం లభిస్తుంది**

**స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్**




**ఎల్కతుర్తి జూన్ 5 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ వీరనారాయణపూర్ గ్రామంలో భూసంబంధ సమస్యలున్న ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ జగత్ సింగ్ సదస్సుకు హాజరైన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.గ్రామంలో 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఆసమస్యలకు పరిష్కారం చూపాలనే భూభారతి తీసుకువచ్చిందని పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకుని రసీదు తీసుకున్న వెంటనే అధికారులు విచారణ జరిపి పరిష్కారం చేస్తారని అన్నారు.గతంలోలాగా ఆఫీసుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేదని అధికారులే మీవద్దకు వచ్చి విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం హన్మకొండ ఆర్ డి ఒ , డిప్యూటీ తహసీల్దార్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు భరత్, సదానందం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : జూన్ 05, ప్రజా జ్యోతి : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు దరఖాస్తు చేస్తుండగా రెవెన్యూ అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, ఆన్లైన్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా అర్జీల స్వీకరణకు ఏర్పాటు చేసిన వివిధ సహాయక కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల గురించి అధికారులు సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, ఎంపీడీవో అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ నూతన కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే రేవూరి



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 5 ప్రజాజ్యోతి పరకాల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ పరకాల అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని హనుమకొండ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నూతన కమిటీ అధ్యక్షుడు గందె వెంకన్న మరియు ప్రధాన కార్యదర్శి నవత బ్రదర్స్ శివాజీ .కోశాధికారి మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ. విత్తనాలు ఎరువులు పురుగు మందులు వ్యాపారులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందించే విధంగా నాణ్యత ప్రమాణాలతో తమ వ్యాపారాలు నిర్వహించు కోవాలని స్థానిక ఎమ్మెల్యేగా నా సహాయ సహకారాలు మీకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య - మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ అధికారులు





హనుమకొండ జిల్లా ప్రతినిధి : జూన్ 05, ప్రజా జ్యోతి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమ కొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,జడ్పీ సీఈవో విద్యాలత,జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, లక్ష్మీ రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీ శంకర్, పాల్గొన్నారు.

# సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య - రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 05, ప్రజా జ్యోతి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని 17 వ నెంబర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల బియ్యం వచ్చింది, ఎంత పంపిణీ చేశారు, ఏయే సమయంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు, కొత్త రేషన్ కార్డులు ఎన్ని వచ్చాయి, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పుల కార్డులు ఉన్నాయా అని డీలర్ కందుకూరి కమలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, నాయబ్ తహసీల్దార్ సంతోష్ కుమార్, తదితరులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ సుస్మిత డెంటల్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 5 (ప్రజా జ్యోతి): హనుమకొండ విజయ టాకీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సుస్మిత డెంటల్ మరియు ఫేసియల్ ట్రామా సెంటర్ ను గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్. మాడిశెట్టి సుస్మిత, డాక్టర్. తోట నాగరాజు దంపతులు తమ వైద్య విద్యను ప్రజాసేవకు అంకితం చేయాలని సంకల్పించడమే అభినందనీయం. వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న భావన అభినందనీయం అని పేర్కొన్నారు. క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని పూలగజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు,బత్తిని శ్రీనివాస్ రావు ,ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,కాంగ్రెస్ నేతలు చీకటి ఆనంద్, గోదాసి చిన్న, గోదాసివీరేశం, మాడిశెట్టి రవి,రాజ్ కుమార్,పోలబోయిన భరత్,బైకని శ్రీధర్, గట్టి కొప్పుల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

